# పత్రికా ప్రకటన

తేది.29.06.2018.

## ఏడు స్నాచింగ్ దొంగతనాలకు పాల్పడిన నిందితుని అరెస్ట్

***7 కేసుల్లో సుమారు రూ.3.25 లక్షల విలువ చేసే బంగారపు గొలుసులు స్వాధీనం***

నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాలపై విజయవాడ నగరంలో వివిధ నేరాల నియంత్రణ మరియు నేరస్థుల కథలికలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసిన సిసిఎస్ పోలీసులు దొంగతనాలు నియంత్రణ నిమిత్తం పోలీసు గస్తీని ముమ్మరం చేయడంతో పాటు అంతర్ జిల్లా, అంతర్ రాష్ట్ర నేరస్థులు పాత నేరస్తులు, జైలు నుండి విడుదలైన నేరస్తులు, అనుమానాస్పద వ్యక్తుల కదలికలు మరియు స్నాచింగ్‌కు పాల్పడే నేరస్తులపై నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ నేపథ్యంలో ది.29.06.2018న విజయవాడ సిసిఎస్ పోలీసులకు అందిన పక్కా సమాచారం మేరకు విజయవాడ, గవర్నర్‌పేట, జైహింద్ కాంప్లెక్స్ సమీపంలో అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది. విచారణలో ఆ వ్యక్తి విజయవాడ నగరంలో వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో వివిధ ప్రాంతాలలో జనసంచారం లేని సమయంలో ఒంటరిగా ఉన్న మరియు రోడ్డుపై నడుచుకుంటూ వెళ్ళు మహిళలను టార్గెట్ చేసుకుని మహిళల మెడలలోని బంగారు నానుతాడులు, గొలుసులు తెంచుకుని పారిపోయినట్లు వెల్లడి కావడంతో అతనిని అరెస్ట్ చేసి అతని వద్ద నుండి దొంగతనానికి పాల్పడిన చోరీసొత్తు 7 కేసులలో సుమారు రూ. 3.25 లక్షల విలువ చేసే బంగారపు గొలుసులు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

గుంటూరు జిల్లా, దుర్గి గ్రామానికి చెందిన 22 సంవత్సరాల నిందితుడు పాలిటెక్నిక్ వరకు చదువు కుని ప్రస్తుతం విజయవాడ వచ్చి వాగు సెంటర్ వద్ద రూమ్‌అద్దెకు తీసుకుని కాళేశ్వరరావు మార్కెట్‌లో తన బావ దగ్గర బంగారపు ఆభరణాల తయారి పని చేస్తుండగా తనకు ఉన్న చెడు వ్యసనాలకు తను బంగారపు పని ద్వారా వచ్చిన సంపాదన సరిపోక తేలికగా డబ్బులు సంపాదించాలని ఈ క్రమంలో విజయవాడ నగరంలోని వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని వివిద జనసంచారం లేని సమయంలో ఒంటరిగా ఉన్న మరియు నడుచుకుంటూ వెళ్ళు మహిళలను టార్‌గెట్ చేసుకుని పలు మహిళల మెడలలోని బంగారు నానుతాడులు, గొలుసులు తెంచుకుని పారిపోవడం జరిగింది. స్నాచింగ్ దొంగతనాలకు సంబంధించి ఒన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు 7 కేసులు నమోదు చేసి తదుపరి దర్యాప్తు నిమిత్తం సిసిఎస్ పోలీసు వారికి ఆ కేసులను అప్పగించడం జరిగింది.

ఈ నేపథ్యంలో ది.29.06.2018న విజయవాడ సిసిఎస్ పోలీసులకు అందిన పక్కా సమాచారం మేరకు విజయవాడ, గవర్నర్‌పేట, జైహింద్ కాంప్లెక్స్ సమీపంలో అనుమానాస్పదంగా సంచరిస్తున్న నిందితుడిని అరెస్ట్ చేసి అతని వద్ద నుండి 7 కేసుల్లో దొంగతనానికి పాల్పడిన చోరీసొత్తు సుమారు రూ. 3.25 లక్షల విలువ చేసే బంగారపు గొలుసులు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

--xx--